ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
ఆదివారం | జూన్ 28, 2026 | సంపుటి : 7 | సంచిక : 27 | పేజీలు : 2

## 29న ఓరుగల్లుకు కేటీఆర్ రాక

■ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



హనుమకొండ, ఆయుధం: వరంగల్ తూర్పు నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సమావేశానికి తూర్పు పరిధిలోని 3500 మంది గులాబీ కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని.. కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## ముందుకు 3 అడుగులు.. చుట్టూ ఒక అడుగే!

■ ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

- ఇళ్ల స్లాబు 500 నుంచి 750 చదరపు అడుగులు మాత్రమే ఉండాలని జీవో
- ఉత్తర్వులు జారీ చేసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి

హైదరాబాద్, ఆయుధం: ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ విస్తీర్ణంపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్లాబు 750 చదరపు అడుగులకు మించరాదని గృహ నిర్మాణ శాఖ స్పష్టం చేసింది. ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ముందుకు రావాలని తెలిపింది. ఇంట్లోకి ఎండ, వర్షం రాకుండా అవసరమైతే సజ్జలు నిర్మించుకోవాలని సూచించింది. స్లాబ్ ఎక్కువ వేసి ఖర్చు పెరగడంతో లబ్ధిదారులు అనవసర అప్పులు చేస్తున్నట్లు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ వెల్లడించింది.



2 లో



## 29న నితిన్ నబీన్ పర్యటన

- పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి
- రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్

వరంగల్, ఆయుధం: ఈనెల 29న వరంగల్ జిల్లాలో బూత్ అధ్యక్షుల విజయసంకల్ప సమ్మేళన కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ రానున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షుల రాకను పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనను ఒక చారిత్రాత్మక విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా వారు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తనేని ధర్మారావు, గువ్వల బాలరాజు, వరంగల్ జిల్లా ప్రభరి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వన్నాల శ్రీరాములు, టి.రాజేశ్వరరావు, కొండేటి శ్రీధర్, రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధం నరేష్, దాస్యం అభినవ్ భాస్కర్, సర్వోత్తమ్ రెడ్డి, మాజీ జిల్లా వంగాల సమ్మిరెడ్డి, మంద ఐలయ్య, దొంతి దేవేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర మహిళ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల రెడ్డి, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, వివిధ మూర్చ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 74.49 కి.మీ. రూ.148.97 కోట్లు

- హుస్నాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

2 లో




## పేదల ఇళ్ళ కూల్చివేతపై.. వామపక్షాల కన్నెర్ర

- హనుమకొండలో వేలాది మందితో భారీ నిరసన ప్రదర్శన
- ఉద్రిక్తతల మధ్య ఎమ్మెల్యే కూనంనేని సహా వామపక్ష నేతల అరెస్టు
- విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పేదల ఇళ్ళ పోరాటం కొనసాగిస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



హనుమకొండ, ఆయుధం: పేదల ఇళ్ళ కూల్చివేతపై వామపక్షాలు కన్నెర్ర చేశాయి. హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పేదల గుడిసెలను ప్రభుత్వం కక్ష గట్టి ఇళ్ళ కూల్చివేతకు పాల్పడటంపై శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో భారీ ఆందోళన నిర్వహించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల వామపక్షాల ఆధ్వర్యంలో వేలాదిమందితో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఏకశిలా పార్కు వద్ద ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన అనంతరం హనుమకొండ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితర రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఏకశిలా పార్కు నుండి కాళోజీ సెంటర్ మీదుగా సుబేదారి అమరవీరుల స్థూపం వరకు చేరుకున్నది. అనంతరం అమర వీరుల స్థూపం జంక్షన్ లో వామపక్షాల నాయకులు, కార్యకర్తలు,వేలాదిగా తరలి వచ్చిన పేదలు బైఠాయించారు. తమకు ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వామపక్ష కార్యకర్తలు, పేదల నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఈ క్రమంలో అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు రోడ్డుపై బైఠాయించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సహా వామపక్ష రాష్ట్ర, జిల్లా నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. కూనంనేని సాంబశివరావు, ఇతర నాయకుల అరెస్టులను వామపక్ష పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులకు, వామపక్ష పార్టీల కార్యకర్తలకు తీవ్ర తోపులాట జరిగింది. అరెస్టులను నిరసిస్తూ పోలీసుల వాహనాలను అడ్డుకోవడంతో పాటు అరెస్టులకు నిరసనగా ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు పేదలను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన పోరాటం పోరాటాల గడ్డ అయిన వరంగల్ నుండే ప్రారంభిస్తున్నామని, మిగతా2లో..



## ఎన్ని కుట్రలు చేసినా 'సర్' ప్రక్రియ ఆగదు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆయుధం: నగరంలో ఎంతో మంది రోహింగ్యాలు అక్రమంగా నివాసం ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారికి ఇక్కడ ఓట్లు, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని ఆక్షేపించారు. రామ్‌కోఠిలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి.. చిన్నారులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. తర్వాత ఖైరతాబాద్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం భాజపా కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. పాతబస్తీలో బీఎల్‌వోలను మజ్లిస్ నేతలు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. 'సర్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా సమగ్ర ఓటరు జాబితా సవరణను అడ్డుకోలేరని కిషన్‌రెడ్డి తేల్చి చెప్పారు.



## మహిళా పోలీస్ స్టేషన్‌కై స్థల పరిశీలన

2

హనుమకొండ, ఆయుధం: సుబేదారి పోలీస్ స్టేషన్ అవరణలో ప్రస్తుతం వున్న మహిళా పోలీస్ స్టేషన్-1 కై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం అధికారులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా భీమారంలోని పూర్వ సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపులో పలు ప్రదేశాలను పరిశీలించారు.




## యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- కిట్స్‌లో కుషల్ మహోత్సవ్ కార్యక్రమం

2 లో

### పరకాల పట్టణాన్ని
## సుందరంగా తీర్చిదిద్దుతాం

- ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి
- 15 రోజుల ప్రత్యేక డ్రైవ్‌తో పరిశుభ్రమైన పరకాల నిర్మాణం
- 2027 డిసెంబర్ నాటికి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలే లక్ష్యం
- పరకాల మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల, ఆయుధం: పరకాల పట్టణాన్ని ప్రత్యేక కార్యాచరణతో 15 నుంచి 20 రోజుల్లో క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పురపాలక సంఘం సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది కొరత, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రస్తావించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2027 డిసెంబర్ నాటికి పరకాల పట్టణంలోని మిగతా2లో..




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, ఆయుధం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ, వన మహోత్సవం, స్వచ్ఛ భారత్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులు, (మిగతా 2లో..)

# పరకాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం




(మొదటి పేజీ తరువాయి..)
అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. స్లమ్ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జీ ప్లస్-2 విధానంలో ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది హాజరు పర్యవేక్షణ కోసం రెండు బయోమెట్రిక్ యంత్రాలను వెంటనే కొనుగోలు చేయాలని, ప్రస్తుతం ఉన్న యంత్రాన్ని మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల డ్రైనేజీ నిర్మాణానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి నెల అన్ని విభాగాల పనితీరును మున్సిపల్ కమిషనర్ సమీక్షించాలని, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం రూ.4.68 లక్షల వ్యయానికి సభ్యులు ఆమోదం తెలిపారు. అదేవిధంగా మూడు స్వచ్ఛ ఆటోల కొనుగోలు, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ పవర్ ఏర్పాటు ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి వార్డుకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ పన్నుల వసూళ్లను 90 శాతానికి పెంచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సూచించారు. ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని నివాస గృహాలకు ఇంటి నంబర్లు కేటాయించే ప్రక్రియపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టౌన్ ప్లానింగ్, పోలీసు శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది హాజరు కోసం రెండు బయోమెట్రిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మరణం, లేదా ఆరోగ్య కారణాలతో విధులు నిర్వర్తించలేని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని ఇళ్ల అంశాన్ని రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పరిశీలించాలని తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పవన్‌కు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఏసీపీ సతీష్ బాబు, వివిధ శాఖల అధికారులు, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వేలేరు, ఆయుధం:** వేలేరు మండల కేంద్రంలో సీసీ రోడ్ల పనులను వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ బిల్లా యాదగిరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వేలేరు గ్రామానికి మొదటి విడతలో రూ.30 లక్షలు, రెండో విడతలో రూ.45 లక్షలు, మొత్తం రూ.75 లక్షలు సిసి రోడ్లు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వేలేరు గ్రామంలో మిగిలిపోయిన వీధుల్లో సీసీ రోడ్లు పోయిస్తానని, ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో జిల్లాలోనే ముందు ఉండేలా అభివృద్ధిని చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహాయ, సహకారాలు అందించాలని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, టీఏ ప్రదీప్, వార్డు సభ్యులు రణధీర్ రెడ్డి, సునీల్, సతీష్, రాజయ్య, రామస్వామి, రవి, సంపత్, పాల్గొన్నారు.




## భద్రకాళి చెరువు పనులను..
# త్వరగా పూర్తి చేయాలి

- **మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ, ఆయుధం:** వరంగల్ నగర ప్రజల జీవనాడిగా ఉన్న భద్రకాళి చెరువు పూడిక తీత పనులు నెలల తరబడి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపం కారణంగానే పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆయన విమర్శించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో తీవ్ర జాప్యం భద్రకాళి చెరువు పూడికతీత పనులు ప్రారంభమై చాలా నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాలేదని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదన్నారు. గత ఏడాది భారీ వర్షాలు, వరదల కారణంగా పనులు నిలిచిపోయాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వర్షాకాలం ముగిసిన తర్వాత కూడా పనులను వేగవంతం చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పూడిక మట్టిని తరలించడంలో సాంకేతిక సమస్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని అన్నారు. వరద నీరు బయటకు వెళ్లక నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయకపోతే గత ఏడాది పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భద్రకాళి చెరువులో వరుసగా జరుగుతున్న మునక ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వినయ్ భాస్కర్ అన్నారు. తాజాగా మరో యువకుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని విమర్శించారు. కాంట్రాక్టర్లను కమిషన్‌లు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు పనుల పూర్తిపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారు

బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తున్నారు. భద్రకాళి మత్తడి గేట్లు బిగించని కారణంగా, 100 ఫీట్ల రోడ్డు అండర్ డ్రైయిన్ గేట్లు ఎత్తని కారణంగా గత ఏడాది నగరం ఈ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నే మునిగింది. ఈ ఏడాదైనా పాలకులు ముందస్తు చర్యలు చేపట్టి నగరం మునగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ... వరంగల్ తూర్పు నియోజకవర్గ గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపేందుకు కేటీఆర్ పర్యటన దోహదపడుతుందని అన్నారు.

తూర్పు పరిధిలోని 24 డివిజన్ల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రానున్నారని తెలిపారు. వచ్చిన కార్యకర్తలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు దిడ్డి కుమారస్వామి, రమేష్ బాబు, మాజీ ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్ మాజీ డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్ భజ్జూరి వాసు తుమ్మలపల్లి రమేష్ జూపాక అనిల్, రాజ పటేల్ చిమ్మని సంతోష్, సుమిత్ మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, సీనియర్ నాయకులు పులి రజినీకాంత్, నయీమొద్దీన్, కుడా మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, నాయకులు నర్సింహరావు, గౌస్ ఖాన్, మూటిక రాజు యాదవ్, మనోహర్, సందీప్, వాసు, రమేష్, సంతోష్, రాజు పటేల్, సుమిత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# 74.49 కి.మీ.. రూ.148.97 కోట్లు

## హుస్నాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు



**హనుమకొండ, ఆయుధం:** హుస్నాబాద్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఈ మేరకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) ద్వారా మొత్తం 74.49 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ.148.97 కోట్ల మంజూరు చేశారు. హనుమకొండ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు చెందిన మొత్తం 8 ప్రధాన రహదారి పనులు ఉన్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించడంతో పాటు ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో మంజూరైన హామ్ రోడ్ల వివరాలు:**

1. హనుమకొండ జిల్లా గుంటూరుపల్లి కేశవాపూర్ వయా తిమ్మాపూర్ రహదారి బలోపేతం(3.99 కి.మీ.) రూ.3.5 కోట్లతో ప్రతిపాదనలు
2. హనుమకొండ జిల్లాలోని వంగర ములకనూరు భీమదేవరపల్లి రహదారి బలోపేతం 5.00 కి.మీ లకు రూ.4.39 కోట్లు
3. హనుమకొండ జిల్లా పరిధిలోని బావుపేట్ కమలాపూర్ రోడ్ (బావుపేట్ , ఆరేపల్లి, గుంటూరుపల్లి ,శంబునిపల్లి , కనిపర్తి కమలాపూర్) 6.00 కి.మీ లకు రూ.6.95 కోట్లు
4. కొత్తగట్టు-దుద్దెనపల్లి రహదారి బలోపేతం (10.90 కి.మీ లకు రూ.9.57 కోట్లు
5. తంగలపల్లి బద్దిపడిగ వయా గుండారెడ్డిపల్లి రహదారి బలోపేతం 8.00 కి.మీ. లకు రూ.7.02 కోట్లు
6. ముల్కనూర్-కొహెడ రహదారి బలోపేతం 16.00 కి.మీ లకు 18.53 కోట్లు
7. కోహెడ దేవక్కపల్లి వయా రామచంద్రాపూర్ రహదారి విస్తరణ, బలోపేతం 14.60 కి.మీ లకు 40.1 కోట్లు
8. హుస్నాబాద్-అక్కన్నపేట పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, బలోపేతం 10.00 కి.మీ. లకు రూ.58.91 కోట్లు

హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ మొత్తంలో రోడ్ల అభివృద్ధికి 148.97 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, విద్య, వైద్య సేవలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ రహదారి ప్రాజెక్టులు కీలక మైలురాయిగా నిలుస్తాయన్నారు.

# పేదల ఇళ్ల కూల్చివేతపై వామపక్షాల కన్నెర్ర



(మొదటి పేజీ తరువాయి..)
ఇది రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ప్రభుత్వం దిగి వచ్చే వరకూ కొనసాగుతుందని అన్నారు. కమ్యూనిస్టులు నిరంతర పేదల పక్షానే నిలబడుతారని, విద్యుత్ ఉద్యమ స్పూర్తితో పేదల ఇళ్ళ స్థలాల సాధన పోరాట కొనసాగిస్తామని హెచ్చరించారు. అధికారులు, ప్రభుత్వం పేదల పై కక్ష కట్టడం మానుకోవాలని, పెద్ద పెద్ద భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై దృష్టి సారించాలని సూచించారు. హనుమకొండలోని గుండ్ల సింగారంలో, గోపాల్ పూర్ లో ప్రభుత్వ భూమి దేనికి ఉపయోగ పడుతుందని పేదల ఇళ్ళు కూల్చి వేశారని ప్రశ్నించారు. కూల్చివేతలను అధికారులపై నెట్టి వేయడం సరికాదని, అధికారులు కూల్చి వేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పేదలకు న్యాయం జరిగే వరకు ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై అండగా ఉంటాయని, ప్రభుత్వం తక్షణమే గుడిసె వాసులందరికీ ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నీ వామపక్షాలు కలిసి ఒకే జెండాగా ముందుకు సాగి ఇళ్ళ పట్టాలు సాధించే వరకు విశ్రమించేది లేదని అన్నారు. జూలై 1న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టరేట్ ల ముందు పికెటింగ్ నిర్వహించి, జూలై 6న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర స్థాయిలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. ధర్నా అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు సమర్పిస్తామని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ గుడిసెలు కూల్చి వేసిన ప్రాంతంలోనే తిరిగి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు నివాస స్థలాలు లేక, కిరాయిలు కట్టలేక ప్రభుత్వ భూములలో 50 గజాల స్థలంలో గుడిసెలు వేసుకుంటే కూల్చి వేయడం సరికాదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీనే అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. మొన్న ఖమ్మంలో, నేడు వరంగల్ లో గుడిసెలు కూల్చివేసిన ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే ఈ ప్రభుత్వాన్నే పేదలు కూల్చి వేస్తారని హెచ్చరించారు. పేదల కోసం తాము ఎంతకైనా తెగించి పోరాడుతామని, తీవ్రమైన పోరాటాలకు కూడా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడగా సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, షేక్ బాష్ మియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేశ్, ఆదరి శ్రీనివాస్, తోట బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, మద్దెల ఎల్లేష్, సిపిఎం హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు జి. ప్రభాకర్ రెడ్డి, సిహెచ్ రంగయ్య, నాయకులు ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి,పాల్గొన్నారు.

# ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ ఏ.ఆర్‌కు అటాచ్డ్

- **సిపి ఉత్తర్వులు జారీ**

**వరంగల్, ఆయుధం:** వరంగల్ కమిషన్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావును ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పై పలు ఆరోపణలు రావడంతో వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి జరిపి నివేదిక సమర్పించాల్సిందిగా అప్పటి వరకు ఇన్స్ స్పెక్టర్ ను ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.



# మహిళా పోలీస్ స్టేషన్‌కై స్థల పరిశీలన

**హనుమకొండ, ఆయుధం:** సుబేదారి పోలీస్ స్టేషన్ అవరణలో ప్రస్తుతం వున్న మహిళా పోలీస్ స్టేషన్1 కై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం అధికారులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా భీమారంలోని పూర్వ సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపులో పలు ప్రదేశాలను పరిశీలించారు. హన్మకొండ జిల్లా నలుమూలల నుండి వచ్చే బాధితులను త్వరితగతిన మహిళా పోలీస్ స్టేషన్ చేరుకోవడంతో పాటు, పబ్లిక్ రవాణా సౌకర్యాలు సౌలభ్యం వుండే విధంగా, నూతనంగా ఏర్పాటు చేసే మహిళా పోలీస్ స్టేషన్‌కు అవరమైన మౌలిక వసతులతో పాటు, ఇదే స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రానికి అవరమైన స్థలాన్ని ఇక్కడి వచ్చే వారికి వాహన పార్కింగ్ లాంటి మొదలైన అంశాలు దృష్టిలో వుంచుకోని పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేశారు. నిర్మాణ పనులకు పోలీస్ కమికషనర్ అధికారులతో చర్చించారు. పోలీస్ శాఖ స్థలాలను పరిశీలించిన వరంగల్ సి.పి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులతో కలసి వరంగల్ గోపాల స్వామి దేవాలయం ప్రాంతంలో పూర్వ రీజినల్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌తో పాటు, కాకతీయ వైద్య కళాశాల వద్ద వున్న పోలీస్ శాఖ స్థలాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ప్రస్తుతం వరంగల్ కమిషనరేట్ పోలీస్ విభాగం అధీనంలో వున్న ఈ స్థలాలను రాబోవు రోజుల్లో ఏ విధంగా వినియోగించుకోవాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ వెంట క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి, క్రైమ్స్ ఏసీపీ సదయ్య, ఏ.ఆర్ ఏసిపి సురేంద్ర, కెయంసి, సిసిఎస్, మట్టెవాడ, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, కరుణాకర్, సుజాత, ఆర్.ఐ సతీష్ పాల్గోన్నారు.

# యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- **వరంగల్ కుషల్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ, ఆయుధం:** యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (KITS) లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ కుషల్ మహోత్సవ్ - కుషల్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ విద్యా కేంద్రంగా ఎదిగిందని, రానున్న రోజుల్లో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్‌గా కూడా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. మామునూరు విమానాశ్రయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా వరంగల్ ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. స్థానిక యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకునేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు అవసరమైన ప్రావీణ్యం, శిక్షణను అందించడంలో ఇలాంటి కుషల్ మహోత్సవ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల చైర్మన్ ఒడితల సతీష్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# జర్నలిస్టు రాపోలు లక్ష్మణ్ మరణం సమాజానికి తీరనిలోటు

- **ఆయన ఆశయ సాధన కోసం జర్నలిస్టు ఉద్యమించాలి**
- **సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి**



**పాలకుర్తి, ఆయుధం:** మూడు దశాబ్దాల పాటు కలమే ఆయుధంగా పనిచేస్తూ వివిధ పత్రికల్లో, టీవీలో పనిచేస్తున్న సామాజికవేత్త పాలకుర్తి గ్రామ ముద్దుబిడ్డ రాపోలు లక్ష్మణ్ శనివారం గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని సీనియర్ జర్నలిస్టు పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియాలో పనిచేస్తున్న లక్ష్మణ్ మృతి చాలా బాధాకరమని అన్నారు. మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరారు. రోజురోజుకు జర్నలిస్టులు వార్తలు కోసం పనిచేస్తూ టెన్షన్లో గుండె పోటుతో మృతి చెందిన చాలా బాధాకరమని ఆయన అన్నారు. లక్ష్మణ్ కు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముందుకు 3 అడుగులు.. చుట్టూ ఒక అడుగే

- **ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు**
- **ఇళ్ల స్లాబు 500 నుంచి 750 చదరపు అడుగులు మాత్రమే ఉండాలని జీవో**
- **ఉత్తర్వులు జారీ చేసిన గృహనిర్మాణ శాఖ కార్యదర్శి**




**హైదరాబాద్, ఆయుధం:** ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ విస్తీర్ణంపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్లాబు 750 చదరపు అడుగులకు మించరాదని గృహ నిర్మాణ శాఖ స్పష్టం చేసింది. ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ముందుకు రావాలని తెలిపింది. ఇంట్లోకి ఎండ, వర్షం రాకుండా అవసరమైతే సజ్జలు నిర్మించుకోవాలని సూచించింది. స్లాబ్ ఎక్కువ వేసి ఖర్చు పెరగడంతో లబ్ధిదారులు అనవసర అప్పులు చేస్తున్నట్లు గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ వెల్లడించింది. కొత్త వాటితో పాటు ప్రస్తుతం రూఫ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.

ఇందిరమ్మ ఇళ్ల స్లాబు ఇక నుంచి ఇష్టం వచ్చిన సైజులో నిర్మించడానికి వీల్లేదు. స్లాబు ఎంత విస్తీర్ణం ఉండాలో ప్రభుత్వం విధివిధినాలు వెల్లడించింది. స్లాబు 700 చదరపు అడుగులకు మించరాదని స్పష్టం చేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కాగా, మరో లక్ష ఇళ్లు ఈ సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండో విడత ఇళ్ల కేటాయింపునకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేస్తోంది. అయితే ఖర్చు ఎక్కువవుతోందని కొందరు మధ్యలో నిర్మాణాలు ఆపడం, మరికొందరు ప్రారంభించకపోవడాన్ని గుర్తించిన హౌసింగ్ కార్పొరేషన్ వ్యయంపై అధ్యయనం చేసింది. చాలా మంది స్లాబ్ ఎక్కువ సైజులో నిర్మిస్తున్నట్లు గుర్తించింది. కొంతమంది గోడల కన్నా సుమారు 8 అడుగుల వరకు ముందుకొస్తున్నట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. పెద్ద స్లాబు నిర్మించడం వల్ల ఖర్చు పెరిగి, కొందరు లబ్ధిదారులు అప్పులు చేయాల్సి వచ్చి నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేస్తున్నట్లు గుర్తించారు. దానివల్ల పేదలు ఇళ్లు నిర్మాణం కోసం సబ్సిడీ నిధులు ఇచ్చే ప్రధాన లక్ష్యమే దెబ్బతింటోందని ప్రభుత్వం పేర్కొంది.

# ఇండ్ల నిర్మాణాలు గడువు లోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)
గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మేన శ్రీను ఉపాధి హామీ, వన మహోత్సవం కార్యక్రమాల అమలు పురోగతిని, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల స్థితిగతులను కలెక్టర్‌కు వివరించారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్న కలెక్టర్, తొలి విడతలో మంజూరైన 3,243 గృహాల నిర్మాణాన్ని సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. నిర్మాణం పూర్తైన ప్రతి దశకు సంబంధించిన బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల సకాలంలో చెల్లింపులతో నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయని చెప్పారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 2,074 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు పేర్కొంటూ, వారి అర్హతలను గెజిటెడ్ అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో ధృవీకరించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695